జిల్లాకు చేరుకున్న పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సోమవారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ఇతర పార్టీ శ్రేణులు పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికారు. విశాఖ పట్నం నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మధురపూడి విమానశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. షెడ్యూలు ప్రకారం పార్టీ ఇన్‌ఛార్జి, ముఖ్యనాయకులతో భేటీ కావాల్సి ఉంది. అయితే పవన్ కళ్యాణ్ రాక ఆలస్యం కావడంతో మంగళవారం భేటీ కానున్నట్లు పార్టీ ముఖ్యనాయకులు తెలిపారు.

కానరాని కిసాన్ డ్రోన్‌లు

- మూడేళ్లుగా ముందుకు సాగని పనులు
- వ్యవసాయంలో సాంకేతికత ఒట్టి మాటే...

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన కిసాన్ డ్రోన్ పథకం ఆచరణలో అమలుకు నోచుకోలేదు. రైతులకు పంట పొలాల్లో తెగుళ్లు, పురుగుల నివారణ సత్వరమే నివారణ చేపట్టేందుకు డ్రోన్ల వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కిసాన్ డ్రోన్ల పథకాన్ని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2వేల డ్రోన్లను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆచరణలో పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. మూడేళ్ల క్రితం ప్రకటించిన ఈ పథకం నేటికీ అందుబాటులోకి రాలేదు. మెకనైజ్డ్ అగ్రికల్చర్ పథకం కింద జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున 18 (రాజమహేంద్రవరం సిటీ మినహా) మండలాల్లోని రైతులకు దాదాపు రూ.2 కోట్ల ఖర్చుతో 20 డ్రోన్లను పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ లక్ష్యం తీసుకుంది. యూనిట్ కాస్ట్ ఎక్కువ కావడం, బ్యాంకు రుణాలకు వడ్డీలో సబ్సిడీ లేకపోవడం, డ్రోన్లను ఆపరేట్ చేసేందుకు శిక్షణ తీసుకోవాల్సి రావడం, వీటన్నింటికి మించి డ్రోన్లను వినియోగించేందుకు రక్షణ శాఖ నుంచి లైసెన్సు తీసుకోవాలనే నిబంధనలు అడ్డుగోడలుగా మారాయి.

జిల్లాలో కిసాన్ డ్రోన్ల పథకానికి మండలానికి మూడు డ్రోన్ల చొప్పున 54 రైతు సంఘాలకు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే తొలి దశలో 25 సంఘాలను ఎంపిక చేయగా 22 మంది యువ రైతులకు డ్రోన్లను నడిపేందుకు అవసరమైన శిక్షణ గుంటూరులోని లాంఫామ్ వ్యవసాయ క్షేత్రంలో ఇచ్చారు. శిక్షణ ఇచ్చారే గానీ.. ఇప్పటి వరకూ ఎంపిక చేసిన గ్రూపులకు డ్రోన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టలేదు. ఒక్కో డ్రోన్ ధర రూ.10 లక్షలు ఖర్చు అవుతుంది. ఐదుగురు రైతులను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి కమ్యూనిటీ హైరింగ్ గ్రూపు(సిహెచ్‌జి) ఏర్పాటు చేశారు. ఈ గ్రూపునకు రూ.10 లక్షల విలువ చేసే డ్రోన్లను పంపిణీ చేస్తారు. దీని కోసం ఐదుగురు ఒక్కొక్కరు రూ.20వేల చొప్పున మొత్తం రూ.లక్ష పెట్టుబడి పెట్టాల్సి ఉంది. వీరికి బ్యాంకు రుణానికి ప్రభుత్వమే హామీగా ఉండి ఇప్పిస్తుంది. మిగిలిన రూ.4 లక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీగా అందిస్తాయి. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఈ సబ్సిడీని భరిస్తాయి. రైతులు తీసుకున్న రూ.5లక్షల రుణాన్ని 36 నెలల్లో వాయిదా పద్ధతిన చెల్లించాల్సి ఉంటుంది. ఈ డ్రోన్ల సంఘాలు ఇతర రైతులకు అద్దె ప్రాతిపదికన అందజేయవచ్చు. అద్దెలో వచ్చే లాభంతో బ్యాంకు రుణాలు తీర్చవచ్చు.

జిల్లాలో 70 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. పదెకరాల కంటే ఎక్కువ పొలం ఉన్న రైతులు కేవలం 20 శాతం మంది మాత్రమే. 4-5 ఎకరాలకు తక్కువ విస్తీర్ణం ఉన్న రైతులు ఈ డ్రోన్ల వినియోగంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. యూనిట్లోని ప్రతి రైతు రూ.20వేల చొప్పున పెట్టుబడి పెట్టాల్సిన నిబంధన తేవడం, బ్యాంకు రుణానికి, వడ్డీకి సబ్సిడీ లేకపోవడం, 36 నెలల్లో రుణం తీర్చాలనడం మొదలైన నిబంధనలు ఉండటంతో రైతులు వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు డ్రోన్ ఆపరేటింగ్కు ఇంటర్ చదివిన రైతులకే అవకాశం కల్పిస్తామనడంతోపాటు శిక్షణకు ఎక్కువ రోజులు వెచ్చించేందుకు రైతులు ఉత్సాహం చూపడం లేదు.

త్వరలోనే అందుబాటులోకి...

పంటల సాగులో రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం కిసాన్ డ్రోన్ పథకాన్ని ప్రకటించింది. డ్రోన్ల ద్వారా రసాయన మందులను పిచికారి చేస్తే తెగుళ్లను అరికట్టవచ్చు. 22 మంది రైతులకు శిక్షణ పూర్తయింది. త్వరలోనే డ్రోన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

- ఎస్.మాధవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

సమీక్షా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్‌న మాధవీలత, ఎస్‌పి జగదీష్ ఇతర అధికారులు

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు కృషి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్ అధ్యక్షతన జిల్లా స్థాయి జాతీయ ఔషధ డిమాండ్ తగ్గింపు(ఎన్‌సిఒఆర్‌డి) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. ఇందులో భాగంగా గంజాయి, మాదక ద్రవ్యాల ఉత్పత్తి, వినియోగం వంటి వాటిని గుర్తించాల న్నారు. వాటి నియంత్రణ పద్ధతులను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సంక్షేమ శాఖ అధికారులు, పోలీసు అధికారుల సమన్వయంతో వసతిగృహాలు, పాఠ శాలల్లో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీ నుంచి వచ్చే వాహనాలపై నిఘా పెంచాలన్నారు. డగ్ డిటెక్షన్ సెంటర్లు, అడిషనల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ సెంటర్లు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. మత్తుకు బానిసలైనవారి నుంచి వివరాలను సేకరించాలన్నారు. ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ గంజాయి అమ్మకాలు, వినియోగాన్ని నిరోధించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. వాణిజ్యేతర పరిమాణంకి సంబంధించిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాలకు సంబందించి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిని ఈ నెలలో అరెస్ట్ చేశామన్నారు. మత్తు పదార్థాల వినియోగం, అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన పెంచాల్సి ఉందన్నారు. నగర శివారు నివాస ప్రాంతాలు, నదీ తీరాలు, సాధువులు ఉండే ప్రాంతాలు, నగరంలో ఇప్పటికే గుర్తించిన పలు ప్రాంతాల్లో పోలీసింగ్‌ను బలోపేతం చేశామన్నారు. ఆర్‌టిసి, రైల్వే పార్శిల్ ఆఫీసుల్లో పోలీస్, జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సమన్వయంతో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఇబి అధికారి పి.సోమశేఖర్, జిల్లా ఫారెస్ట్ అధికారి బి.నాగరాజు, డిఎస్‌పి ఎల్.మోహన్ రావు, సంక్షేమ శాఖ అధికారులు బి.రమేష్, ఎం.సందీప్, కెఎస్.జ్యోతి, డిఎస్‌పి ఎం.అంబికాప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయడంలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో ఎస్‌పి పి.జగదీష్, కలెక్టర్ కె.మాధవీలత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను పూర్తి జవాబుదారీతనం, పారదర్శకంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే నేపథ్యంలో వివిధ బాధ్యతలు నిర్వహించే అధికారులను ఇప్పటికే నోడల్ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఆయా విభాగాల నోడల్ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని కోరారు. పార్లమెంట్‌కి ఒకరు, అసెంబ్లీ నియోజక వర్గాల కోసం ముగ్గురు ఎన్నికల పరిశీలకులు జిల్లాకు వస్తారన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అభ్యర్థులు చేసే ఖర్చులు, ఇతరాలపై దృష్టి పెట్టాలన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఎక్కువ స్థాయిలో లావాదేవీలు జరిపే వారి బ్యాంకు ఖాతాల వివరాలు ఎప్పటికప్పుడు అందించాలన్నారు. బ్యాంకర్లకు ఎల్‌డిఎంల ద్వారా జారీ చేసే ఉత్తర్వులకు సత్వరం సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. స్వీప్ కార్యకలాపాల కోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. అంతర్ రాష్ట్ర, జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహులు, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

స్పందనకు 167 అర్జీలు : కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్‌లోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనకు 167 అర్జీలు అందాయని కలెక్టర్ మాధవీలత తెలిపారు.కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌పి పి.జగదీష్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్, అదనపు ఎస్‌పి పి.అనిల్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, కెఆర్‌సి ఎస్‌డిటి కృష్ణనాయక్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలన్నారు. రెవెన్యూకి సంబంధించి 60, పోలీస్ శాఖకు సంబంధించి 32, పంచాయతీ రాజ్‌కు సంబంధించి 20, పురపాలక శాఖకు సంబంధించి 15 అర్జీలు అందాయన్నారు. ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఎస్‌పి కార్యాలయంలోనూ స్పందనను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మూడవ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందనలో పాల్గొంటున్నామని తలెఇపారు. అర్జీల సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించేందుకు 16 బృందాలను నియమించామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

స్వాతంత్ర్య సమరయోధులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు అన్నారు. గోకులే వర్ధంతి, చత్రపతి శివాజీ జయంతిలను పాఠశాలల్లో సోమవారం నిర్వహించారు. గోకులే, శివాజీ చిత్రపటాలకు విద్యార్థులు,ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడారు. గోకులే, శివాజీల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 'శ్రీ సత్యదేవ'కి చోటు

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంక శ్రీ సత్యదేవానర్సరీ(చంటియ్య)కి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఇటీవల అయోధ్యలో రాముడి విగ్రహప్రతిష్టాపన కార్యక్రమం సమయంలో శ్రీ సత్యదేవ నర్సరీలో సుమారు లక్షకు పైగా మొక్కలతో రామమందిరం, బాల రాముడి ప్రతిరూపం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిరూపాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. దీనికిగాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కింది. ఆయన కుమారుడు మేనేజింగ్ డైరెక్టర్ పుల్లా పెద్ద సత్యనారాయణ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా దీన్ని తయారు చేశామన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం లభించడం హర్షణీయమన్నారు.

క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి

ఆర్‌పిఎల్ సీజన్ -6 ప్రారంభోత్సవంలో సినీ నటుడు ఆలీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బ్యాటింగ్ చేస్తున్న సినీనటుడు ఆలీ

జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని సినీనటుడు, రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు ఆలీ పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాజమహేంద్రవరం ప్రీమియర్ లీగ్(ఆర్‌పిఎల్) సీజన్-6 క్రికెట్ టోర్నీని సోమవారం ఆయన ప్రారంభించారు. టాస్ వేసి రాజమహేంద్రవరం బుల్స్, నవీన్ ఛాలెంజర్స్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. కొద్దిసేపు బ్యాటింగ్ చేసి అలరించారు. అనంతరం ప్రారంభోత్సవ సభలో మాట్లాడారు. క్రమం తప్పకుండా రాజమహేంద్రవరం కేంద్రంగా ఐపిఎల్ స్థాయిలో ఆర్‌పిఎల్‌ను నిర్వహిస్తున్న ఆర్‌పిఎల్ చైర్మన్ అజ్జరపు వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంచె శేఖర్ అభినందనీయులన్నారు. టోర్నీలో ఉన్నతంగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఎంపీ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ ఆర్‌పిఎల్‌లో ఆడుతున్న క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికిలో రాణించేలా ప్రయత్నించాలన్నారు. నగరంలో క్రీడలకు సంబంధించిన సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఇప్పటికే నన్నయ్య యూనివర్సిటీలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన నిధులను రాబట్టి పనులను చేపట్టామన్నారు. రాజమహేంద్రవరం నగరంలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ నిర్వహణకు అవసరమైన ఇండోర్ స్టేడియంతోపాటు, ఓపెన్ స్టేడియంలో తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. 2031 నాటికి ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు వీలుగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూడా చైర్మన్ రౌతు సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అజ్జరపు వాసు క్రమం తప్పకుండా ఆర్‌పిఎల్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్‌పిఎల్ చైర్మన్ అజ్జరపు వాసు మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానం, ఒఎన్‌జిసి క్రీడా మైదానంలో ఆర్‌పిఎల్ మ్యాచ్‌లను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన 400 మంది క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొంటున్నారని తెలిపారు. 15 రోజులపాటు ఈ టోర్నీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్, వైసిపి నాయకులు మానే దొరబాబు, కంచుమర్తి చంటి, నక్కా శ్రీనగేష్, గుర్రం గౌతమ్, కొత్త బాలమురళీకృష్ణ, కొత్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సోమవారం స్పందన హాల్లో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు వికలాంగ విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లను కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ వికలాంగులు, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ ద్వారా ఇద్దరు వికలాంగ విద్యార్థలకు వీటిని ఉచితంగా అందించామన్నారు. ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరిన స్థానిక వికలాంగులు దరఖాస్తు చేసుకుంటే ల్యాప్‌ట్యాప్‌లు అందిస్తామన్నారు. వీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి పి.జగదీష్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, వికలాంగులు, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ పర్యవేక్షకులు యు.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుంతీదేవి జాతర

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంకలో కుంతీదేవి అమ్మవారి జాతర ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఐదేళ్లకు ఒకసారి ఈ జాతర జరగుతుంది. ఆలయ నిర్మాణ దాత మార్గాని లక్ష్మీ సత్యనారాయణ దంపతులు తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్కెస్ట్రా, కోలాటం, డీజే, కేరళ సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. బాణాసంచా కాల్పుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మార్గాని సత్యనారాయణ దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నర్సరీ రైతులు పాల్గొన్నారు.

విలేకరిపై దాడిని నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి - నిడదవోలు

అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో విలేకరిపై దాడిని నిరసిస్తూ ప్రెస్ క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం విలేకర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ పట్టపగలు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ జావెద్ విలేకర్లు పాల్గొన్నారు. సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మి వెంకటేశ్వరావు, జనసేన నాయకులు రంగా రమేష్ తదితరులు మద్దతు తెలిపారు.

పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ మండలంలో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడుతున్నామని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం పిడింగొయ్యి పంచాయతీలో 'స్వచ్ఛత మన బాధ్యత' కార్యక్రమంలో అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. ప్రజల సహకారం, అధికారులు, ప్రభుత్వం కలిసి గ్రామాల్లో 'పరిశుభ్రత మన బాధ్యత' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆయాన పంచాయతీల్లో పర్యటిస్తున్నామని చెప్పారు. కొన్నేళ్లుగా రూరల్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనందున గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘ నిధులు రాకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. పదేళ్లుగా ఇక్కడ అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజక వర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ సిఎం జగన్ తనను రూరల్ నియోజక వర్గ అభ్యర్థిగా నియమించారన్నారు. అన్ని సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానన్నారు. అనంతరం ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాకి భీమేశ్వరరావును పరామర్శించారు. మంత్రి వెంట ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, నాయకులు చీర వీర్రాజు, పడాల వీరరాఘవారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

డ్రెయినేజీలో పూడికను తీస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జ్యోతి

సెర్వికల్ కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విజేస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సెర్వికల్ కేన్సర్, మానవ పాపిల్లోమా వైరస్, రుతుచక్రం మార్పులపై అవగాహనా సదస్సును కళాశాల ఆధ్వర్యంలో పోమవారం నిర్వహించారు. సాయి బ్లోసఅమ్స్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సిహెచ్.జ్యోతి ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భసంచి ముఖ ద్వార కేన్సర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 3లక్షల మంది మహిళలు మరణిస్తున్నారని తెలిపారు. ఈ వ్యాధి చాప కింద నీరులా వ్యాపించి యువతుల మరణానికి కారణమవుతుందన్నారు. కేన్సర్ రకాలు చికిత్స ద్వారా వ్యాధి తీవ్రతను కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. వాక్సినేషన్, స్త్రీ వ్యక్తిగత శుభ్రత చాలా అవసరమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ ఈ కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే వ్యాధిని జయించవచ్చు అన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేన్సర్ సోకిన వ్యక్తి మానసికంగా కుంగిపోకుండా ధైర్యంగా ఎదుర్కోనాలన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. కళాశాల చైర్ పర్సన్ శకుంతల మాట్లాడుతూ కేన్సర్‌కు కారకాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తద్వారా తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం పిఒ పివి.కిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఇవి 'అతిసార' బాధితుల వార్డులయ్యా...
'అతిగా సారా' పేషెంట్ల వార్డు అటువైపు!

వైద్యానికి 'హెల్పింగ్ హ్యాండ్స్' సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న దొండపూడికి చెందిన గున్నూరి అజిత్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం హెల్పింగ్స్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు సోమవారం ఆర్థిక సాయం అందించారు. అజిత్ తండ్రి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. అజిత్ 24 రోజులుగా ఏలూరు గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే మందులు బయట కొనుగోలు చేసుకోవాలని వైద్యులు తెలిపారు. అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటూ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు రూ.13,300 సాయం అందించారు. కన్నాపురం గ్రామానికి చెందిన ఉప్పల సాయి ఏజెన్సీని సంప్రదించి బాలునికి ఆక్సిజన్‌ను ఉచితంగా అందించే ఏర్పాటు చేశారు. అజిత్ ప్రాణాపాస్థితిలో ఉన్నాడని వైద్యం కోసం దాతలు స్పందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మారాజు రాజేష్, పిల్లి వెంకటేశ్వరరావు, వెల్లంకి జయ, శివ, సూర్యం, కొమ్మన ప్రసాద్, మల్లిపూడి శ్రీనివాస్, మద్దు రమాకాంత్, ముప్పిడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

బాలుని తల్లికి సాయం అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు

వైసిపి రాష్ట్రాభివృద్ధిని విస్మరించింది

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. టిడిపి, జనసేన ఆధ్వర్యంలో 49వ డివిజన్‌లో నాయకులు దుత్తరపు గంగాధర్, నేమాలి శ్రీను ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణలతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకొచ్చిన జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. పన్నులు, ఆర్‌టిసి, విద్యుత్ ఛార్జీల భారాలను మోపారన్నారు. టిడిపి హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అమలయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటుహక్కు వినియోగించుకుని, వైసిపి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబును గెలిపించి రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చర్చి దగ్ధంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

చర్చి దగ్ధం చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని వద్దిపర్రు గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు చెంతనే ఉన్న కాలువ పక్కన బైబిల్ మిషన్ చర్చిలోకి గుర్తుతెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి ప్రవేశించి, విలువైన సామగ్రిని ధ్వంసం చేసి నిప్పు పెట్టారు. దీంతో చర్చి దగ్ధమయ్యింది. చర్చి పాస్టర్ మోజెస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి

ప్రజాశక్తి - సీతానగరం

పెదకొండేపూడి గ్రామంలో బాలిక సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పూరిగుడిసెలో చీరతో ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాని పోలీసులు చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీకాంత తన బిడ్డను అదే గ్రామానికి చెందిన హనుమంతుల హర్షమ్మకు పెంపకానికి ఇచ్చింది. అప్పటి నుంచి బాలికను వారే పెంచుకుంటున్నారు. సోమవారం బాలిక ఈరేటి వసంత(5) ఎప్పటిలానే గ్రామంలో పాఠశాలకు వెళ్లింది. మధ్యాహ్న భోజనం అనంతరం పాఠ్యపుస్తకాల నిమిత్తం ఇంటికి వెళ్లిందని పాఠశాల ఉపాధ్యాయులు చెబుతున్నారు. అనంతరం ఆమె చీరతో ఉరివేసుకుని కనిపించింది. బాలిక మృతిపై స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపుసావరం వినాయకుడి గుడి సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కొప్పిశెట్టి శ్రీనివాసరావును అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్ తెలిపారు. రూ.910 విలువైన 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సిఐ మాట్లాడుతూ ఎవరైనా కోడి పందేలు, పేకాట, సారాయి, మద్యం అక్రమ అమ్మకాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎస్ఐ బి.ఎన్ దుర్గాప్రసాద్, స్టేషన్ సిబ్బంది వున్నారు.

హత్యాయత్నం కేసులో నలుగురికి జైలు

ప్రజాశక్తి - కాకినాడ

డ్రెయినేజీకి సంబంధించిన వివాదంలో ఇద్దరిపై మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేసిన నలుగురికి కాకినాడ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి ఎంవిఎన్.పద్మజ జైలు శిక్ష జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ వైఆర్‌కె.శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. 2020లో ఇంటి సరిహద్దు వద్ద డ్రెయినేజీ విషయంలో ఏర్పడిన వివాదంలో కాకినాడ అర్బన్ గోడారిగుంట సీతారామ నగర్‌కు చెందిన తల్లిబోయిన వెంకన్న, అతని బావమరిది కటారి శ్రీనులపై గొల్లపల్లి దుర్గ, కొండ వెంకటేష్, గొల్లపల్లి రమణ, కొండా మణికంఠ గునపంతో దాడి చేశారు. ఈ మేరకు నమోదు అయిన కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయిలకు న్యాయమూర్తి 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధించారు.

ఉప్పుటేరులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మూలపేట ఉప్పుటేరులో స్నానానికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. విశాఖపట్నం గాజువాకకు చెందిన షేక్ మౌలా అలీ(22) ఆదివారం స్నేహితులతో కలిపి పొన్నాడలో ఉన్న బషీర్ బేబీ ఉరుసు ఉత్సవాలకు హాజరయ్యారు. మూలపేటలో ఉన్న ఉప్పుటేరు వద్దకు స్నేహితులతో వెళ్లి దిగే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందాడు. స్నేహితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు.

ప్రాథమిక విద్య కీలకం : డిఇఒ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పిల్లలకు ప్రాథమిక విద్య చాలా కీలకమని, ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆసక్తికరంగా బోధించాలని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక డిఎంహెచ్ స్కూల్‌లో జరుగుతున్న ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. షెడ్యూల్ ప్రకారం సమావేశ నిర్వహణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలే కాకుండా.. వేరే పాఠశాలల్లో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, వినూత్నమైన అంశాలు ఒకరికి ఒకరు తెలుసుకునే వీలుంటుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడూ విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన చేయాలన్నారు. పాఠశాల సమయం అంతా ఉపాధ్యాయులు బోధనకే కేటాయించాలన్నారు. నిబద్ధతతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఆసక్తికరమైన తరగతి గది ఉన్నప్పుడు ఏ విద్యార్థి స్కూల్ మానడు అన్నారు. స్వయంగా ఆయన టీచర్‌గా మారి..ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు ఉత్సాహంగా..వారికి అర్థం

సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

అయ్యేలా ఎలా చెప్పచ్చో.. బోర్డ్‌పై బొమ్మల రూపంలో గీచి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉపవిద్యా శాఖాధికారి ఇవిబిఎస్.నారాయణ, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎన్.రాజా ప్రశాంత్, కార్యదర్శి పరస జగన్నాథరావు, సిఆర్‌పిలు జయంతి శాస్త్రి, కోటేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరపల్లి భాష్యం స్కూల్‌కు ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి -దేవరపల్లి

జంగారెడ్డి గూడెంలో ఈ నెల 16, 17 తేదీల్లో జరిగిన ఇంటర్ స్పోర్ట్స్ మీట్‌లో దేవరపల్లి భాష్యం స్కూల్‌కు ఓవరాల్ చాంపియన్‌షిప్ దక్కింది. పాఠశాల విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, డాడ్జ్ బాల్, రన్నింగ్ వంటి క్రీడల్లో పాల్గొని పన్నెండు ట్రోఫీలు, 153 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను భాష్యం జోనల్ ఇన్‌ఛార్జి జివిఎన్.సత్యనారాయణ, ప్రిన్సిపల్ పి.పేరయ్యనాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు

28లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

ప్రజాశక్తి - నిడదవోలు

పెన్షనర్లు ఈ నెల 28లోగా లైఫ్ సర్టిఫికెట్లను అందించాలని ట్రెజరీ అధికారులు తెలిపారని ప్రభుత్వ పెన్షనర్స్ సంఘ సభ్యులు చెప్పారు. ఇంకా 146 మంది పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు అందించాల్సి ఉందని ప్రభుత్వ పెన్షనర్స్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు బలగం అప్పారావు, కీర్తి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. లేవలేని స్థితిలో ఉన్న వారు సంఘ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వారి అభ్యర్థన మేరకు సంఘ కార్యవర్గ సభ్యులు ట్రెజరీ అధికారులను ఇంటికి తీసుకొచ్చి లైఫ్ సర్టిఫికెట్ అందేలా కృషి చేస్తామని తెలిపారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం రహదారి ప్రమాదాలు, భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా గోకవరం ఎస్ఐ కె.నాగరాజు పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలై రోడ్డు ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. హెల్మెట్ ధరించి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తోట శ్రీనివాస్ మాట్లాడారు. యువత సమాజం పట్ల బాధ్యతయుతంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాద భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి జి.సత్తిబాబు, కసిరెడ్డి శాంతి కుమారి, గరగ శ్రీనివాసు, సంధ్య రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఎసి రిపేరింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆల్కట్ గార్డెన్స్ వద్ద యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్ అండ్ ఎసి రిపేరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 45 ఏళ్లలోపు పదో తరగతి పాస్, ఫెయిల్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులు మాత్రమే దీనికి అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 30 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. వివరాలకు 9014328803, 7780599939 0883-2420242, 2428807 నెంబర్లను సంప్రదించాలన్నారు.

టిడిపిలోకి చేరిన నాయకులు, కార్యకర్తలతో జ్యోతుల నెహ్రూ

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సుమారు 100 కుటుంబాలు ఒఎన్‌జిసి రిటైర్డ్ ఉద్యోగి దిండి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సోమవారం టిడిపిలో చేరారు. ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ కండువాలను కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి చతికలబడిందన్నారు. ఇక జగన్ పని అయిపోయిందన్నారు. వైసిపి అరాచక పాలనకు చమరగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ దేనికి సిద్ధమని పోలవరాన్ని పూర్తి చేయలేనందుకా, రాజధాని కట్టలేక నందుకా మరొకసారి దోచుకోవడానికి దాచుకోవడానికి సిద్ధమా అని విమర్శించారు. ఓటుతో జగన్ కుర్చీని మడత పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రోత్సాహంతో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పిల్లల్లో క్రీడల పట్ల ఉన్న అభిరుచిని గుర్తించి ప్రోత్సాహం అందిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని, హేమశ్రీ, తరంగణిలే దీనికి నిదర్శనమని కలెక్టర్ మాధవీలత, ఎస్పి జగదీష్ అన్నారు. జాతీయ స్కూల్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అక్కా చెల్లెళ్లు హేమశ్రీ, తరంగిణిలను వారు సోమవారం కలెక్టరేట్‌లో అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వెయిట్ లిఫ్టింగ్ 49 కేజీలు, 55 కేజీల విభాగంలో బంగారు, వెండి పతకాలు సాధించారు. కారంగి తరంగణి 10వ తరగతి, కారంగి హేమశ్రీ 8వ తరగతి చదువుతున్నారు. విద్యార్థిని తల్లి దండ్రులు కారంగి సత్యనారాయణ, కృపావతి, కోచ్ భాస్కర్‌రావులను అభినందించారు. ఎస్పి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటీవల ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహించిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓటుపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో కలవలపల్లి, ఊనగట్ల గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఓటుపై అవగాహనా సదస్సులను సోమవారం నిర్వహించారు. ఎస్ఐ పి.నాగరాజు మాట్లాడారు. రాబోవు సాధారణ ఎన్నికల్లో చేయకూడని పనులు, ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సర్వ సభ్య సమావేశం

ప్రజాశక్తి - సీతానగరం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ఈ సమావేశంలో పలు అభివద్ధి పనుల పై సమీక్షించారు. సింగవరం సర్పంచ్ సంగన చినపోశయ్య మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలిపారు. గ్రామంలో కరెంటు స్తంభాలు, డ్రెయినేజీ వ్యవస్థ, తాగురనీటి సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఉపాధి నిధుల విషయంలో కొంత మంది అధికారులు పంచాయతీ సర్పంచ్‌కు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. జలవనరుల శాఖ ఎఇ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆయన అన్నారు. దీనిపై అధికార పార్టీకి చెందిన మండల నాయకులు అభ్యంతరాలు తెలపడంతో సభలో గందరగోళం ఏర్పడింది. వాగ్వాదనలతో రసాబాసగా మారింది. జలవనరుల శాఖ ఎఇ మాట్లాడుతూ తొర్రిగడ్డ కాలువ ఆధునికీకరణకు

సంబంధించిన పనులు ఇంకా పూర్తి చేయాల్సి ఉందన్నారు. రైతాంగం అభ్యర్థన మేరకు వాయిదా వేయడంతో పనులు ఆలస్యం అయ్యాయన్నారు. కాలువ పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎస్ఇబి అధికారులు 23 కేసులు నమోదు చేశారన్నారు. రెండు పీడీ యాక్ట్‌లు, 36 మందిని బైండోవర్ చేశామన్నారు. ఇసుక అక్రమాలపై జాయింట్ డైరెక్టర్‌కి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సభలో వివిధ శాఖల అధికారులు ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

No.1062/PW/EE/DB/YNM/2023-24
Azadi Ka Amrit Mahotsav
GOVERNMENT OF PUDUCHERRY
PUBLIC WORKS DEPARTMENT
YANAM - 533 464

PRESS NOTICE FOR e-Tender

Date: 19-02-2024

On behalf of the President of India, tenders are invited through e-Tendering by the Executive Engineer, Yanam Division, Public Work Department, Yanam for the following works from eligible firms/ Contractors registered with P.W.D., Puducherry. **The contractor/firms after purchasing the Digital Signature Certificate** can only be able to download the Press Notice, Notice Inviting Tender and other related documents and upload the bid document online by verifying the Tender Number assigned for each work from **https://pudutenders.gov.in**

Tender No.	Name of work	Approximate Estimated Cost (₹)	Earnest Money Deposit (₹)	Eligibility of Contractors	Cost of Tender Schedule	Time Allowed
170/EEY/ 2023-24	Maintenance of Augmentation of Water Supply Scheme at Yanam region from the Reservoir of Sir Arthur Cotton Barrage at Dowlaiswaram, Andhra Pradesh from 01-04-2024 to 31-03-2025 **(2nd Call)**	₹16,70,728/- (inclusive of GST)	₹ 33,415/-	The Contractors/ Firms shall Possess **PF** Registration **ESI** Registration and experience in Similar maintenance works	₹ 500/- + GST @ 5%	12 (Twelve Months)
171/EEY/ 2023-24	Supplying of 200 KVA Diesel Generator to the Govt. General Hospital, Yanam and Providing Cables, Wiring and allied works to the newly erecting 200 KVA Diesel Generator to the Govt. General Hospital, Yanam **(6th Call)**	₹16,38,550/- (inclusive of GST)	₹ 32,771/-	Class-IV & above/ Authorized Dealers/ Agencies/ and Grade-A&B License issued by Electricity Department, Puducherry	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
172/EEY/ 2023-24	Construction of CC drain from New GLR to Sri Ganapathi temple junction road in Kanakalapeta Village, Yanam **(2nd Call)**	₹21,56,900/- (inclusive of GST)	₹43,138/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	04 (Four Months)
173/EEY/ 2023-24	Widening and Improvements to the road leading to Adi-Andhrapeta from Main road in Kanakalapeta Village, Yanam **(2nd Call)**	₹20,81,383/- (inclusive of GST)	₹41,628/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	04 (Four Months)
174/EEY/ 2023-24	Facelift and other Improvement works to the VVIP Suite, Yanam	₹10,99,442/- (inclusive of GST)	₹21,989/-	Class IV and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
175/EEY/ 2023-24	Laying BT road for the main road at Alluri Seetharamaraju Nagar, Ganapathi Nagar, Mettacuru, Yanam **(2nd Call)**	₹ 7,77,094/- (inclusive of GST)	₹15,542/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
176/EEY/ 2023-24	Urgent Repairs to Ladies toilet and sump at Seagulls Restaurant in Yanam	₹ 9,15,630/- (inclusive of GST)	₹18,313/-	Class V and above	₹ 500/- + GST @ 5%	03 (Three Months)
177/EEY/ 2023-24	Urgent Repairs to the Old block of Dr. K.R.Narayanan Govt. High School, Dariyalathippa, Yanam **(2nd Call)**	₹ 5,66,503/- (inclusive of GST)	₹ 11,330/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
178/EEY/ 2023-24	Supplying and spreading of stone aggregate inside the transformer yards at 132/33 & 11 KV Sub-Station, Yanam	₹ 5,19,093/- (inclusive of GST)	₹10,382/-	Class V and above	₹500/- + GST @ 5%	02 (Two Months)
179/EEY/ 2023-24	Augmentation of drinking water supply to the Dhanalakshmi Nagar at Kanakalapeta, Yanam	₹ 4,74,327/- (inclusive of GST)	₹ 9,487/-	Class V and above	₹500/- + GST @ 5%	02 (Two Months)
180/EEY/ 2023-24	Supplying and fixing LED Street light fittings to the existing poles from YSR Statue to NH-216 and LED flood lights, Yanam **(4th Call)**	₹ 3,92,114/- (inclusive of GST)	₹ 7,842/-	Grade-A&B License issued by Electricity Department, Puducherry.	₹500/- + GST @ 5%	02 (Two Months)
181/EEY/ 2023-24	Providing Cross bund across the drainage channel at Aratikayalanka pump house during the year 2023-24 in Yanam.	₹3,80,748/- (inclusive of GST)	₹ 7,615/-	Class V and above	₹ 500/- + GST @ 5%	07 (Seven Months)
182/EEY/ 2023-24	Providing RCC Cover slabs over the main drain from New GLR to Kona street and Old School road junction in Kanakalapeta in Yanam **(3rd Call)**	₹3,76,914/- (inclusive of GST)	₹ 7,538/-	Class V and above	₹500/- + GST @ 5%	03 (Three Months)
183/EEY/ 2023-24	Providing 75mm dia PVC drinking water supply line in the street opposite to Bharat Matha statue from beach road in Yanam.	₹2,16,442/- (inclusive of GST)	₹4,329/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
184/EEY/ 2023-24	Providing 20 HP submersible motor Pumpset at Sump No.1 Francethippa water works in Yanam **(2nd Call)**	₹1,69,183/- (inclusive of GST)	₹3,384/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)
185/EEY/ 2023-24	Providing 20 HP submersible motor Pumpset at 1.00 Lakh Litres Sump Kanakalapeta water works in Yanam **(2nd Call)**	₹1,59,803/- (inclusive of GST)	₹3,196/-	Class V and above	₹ 500/- + GST @ 5%	02 (Two Months)

i) Availability of NIT from website **10.00 A.M on 20-02-2024 to 4.00 P.M on 26-02-2024**
Closing time for submission of e-tender : **26-02-2024 / 4.00 P.M**
ii) Date and Time of opening of tender : **27-02-2024 / 10.00 A.M.**

The Executive Engineer, Yanam Division, PWD, Yanam reserves the right to change the opening time and date of the tender for administrative reason by notifying the same in the website.

Tender schedule can be downloaded and submitted online through the website only by those contractors/ firms who are having Digital signature Certificate and **the tender schedules cannot be purchased from the Office of the Executive Engineer, Public Works Department, Yanam by remitting the cash in the Office of the Executive Engineer and no pre request for issue of tender schedules will be entertained in the Office of the Executive Engineer.**

The contractors who had downloaded the Tender Schedule from the website shall submit the Tender Schedule through online before the scheduled time of submission. **(No-tender schedule to be sealed and brought to the Office of the Executive Engineer for placing in the Tender box). The contractor shall submit EMD and cost of tender schedule on or before 26-02-2024 at 4.00 P.M through online by Internet banking / NEFT / RTGS modes only for which Necessary challan will be available in the website.**

Submission of EMD and Cost of Tender Document should be credited as detailed below:

The Contractor shall remit EMD and Cost of tender schedule on or before the closing date and time for submission of tender through online by Internet Banking of NEFT / RTGS modes. In Internet banking, bidders shall make payments using his / her internet banking enable account with any of the banks listed in the Annexure enclosed. The Payments gateway will display a list of banks wherein the bidder has to choose his / her bank. Upon selection, the bidder will be taken to the login page of his / her bank. The bidder has to login and proceed for paying the tender fees/ EMD. If the transaction is successful, system will be redirected to the e-Tendering portal for submission of bid.

To facilitate bidders who do not have internet banking facility, payment can be made offline through NEFT / RTGS mode. In this opinion, the contractor has to take printout of the NEFT / RTGS payment challan Auto-generated by the system and visit his / her bank to remit the requisite amount. Once payment is received in the pooling account the bidders will be able to proceed for bid submission by feeding the Unique Transaction Reference (UTR) number in the e-procurement portal.

It is advised that the bidders are advised to make payment one day in advance for validation purpose. ICICI Banks shall handle the queries of the bidders regarding online payment.

On the scheduled time and date of opening, the Executive Engineer authorizes the opening of tenders on the notified time. Contractor can access the particulars, after opening of e-tender in the web site. The Department will not liable for any delay in submission of e-tender.

A copy of the enlistment of contractor license issued by the competent authority (i.e.) copy of Registration should be scanned and uploaded.

A copy of GST registration should also be uploaded.

If the opening day of tender happens to be a Public Holiday the same will be opened on next working day.

The Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam reserves the right to reject any or all the tenders without assigning any reason thereof.

The work is covered under Puducherry Goods and Services ACT 2017 and hence the contractors, Authorized Firms/ Dealers are requested to quote the rates including the effect of GST, Additional/ Separate claim for GST will not be entertained on any account after the award of work. The payment is also liable for TDS as instructed by the Commercial Tax Department based on GST.

The contact details of the Local help desk e-procurement cell, 3rd floor, A Block, Chief Secretariat, Puducherry, in Phone Nos. 0413-2220225 / 0413-2220262.

Sd/- **EXECUTIVE ENGINEER**
YANAM DIVISION, P.W.D., YANAM

తాడిపూడిలో 'తలారి' ప్రజా ఆశీర్వాద యాత్ర

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి మండలం తాడిపూడిలో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు సోమవారం ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి కొళాయిని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో జగన్‌ను, ఎంఎల్‌ఎగా తనను ఆశీర్వదించాలని కోరారు. తొలుత తాడిపూడి వచ్చిన తలారికి సర్పంచ్ నామా గోపాలం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, జడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, వైసిపి నాయకులు పోసిన శ్రీకృష్ణదేవరాయ, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంఎల్ఎ తలారి

పెన్షన్ పుస్తకము మరియు పాన్ కార్డు పోయినవి

కొవ్వూరు కాపురస్తురాలు శ్రీమతి సాలి సంతోషం, W/o. గోపాలరావు తెలియజేసుకొనునది. నా భర్త సాలి గోపాలరావు ది. 01-01-2024వ తేదీన మరణించినారు. ఈ కారణంగా మా కుటుంబ సభ్యులతో కలసి నివసిస్తున్న ఇంటి నుండి వేరే ఇంటికి మారిన సందర్భంగా నా భర్త పెన్షన్ సంబంధించిన పిపిఓ నెం. 20-031272/ఎస్‌పి పెన్షన్ పుస్తకము మరియు పిడిఎన్-సిఎల్‌డిపిఎస్ 7672ఎ నెంబరుతో గల పాన్‌కార్డు పోయినవి. ఈ పెన్షన్ పుస్తకము, పాన్ కార్డు దొరికినవారు ఈక్రింది తెలియపరచిన చిరునామాకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నాము.

అడ్రస్సు: శ్రీమతి సాలి సంతోషం
W/o. గోపాలరావు, డోర్ నెం. 12-7-4
కిలానివారి వీధి, 13వ వార్డు
కొవ్వూరు, సెల్: 9948994619

ధైర్యసాహసాలను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

విద్యార్థి దశ నుంచే ధైర్య సాహసాలను అలవర్చుకోవాలని, బాలల హక్కులపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం గోపాలపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి, ఇంటర విద్యార్థులతో మాట్లాడారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై బాలికలకు వివరించారు. ప్రతి ఒక్కరూ జ్ఞానం పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

'ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం'

ప్రజాశక్తి-నల్లజర్ల

వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరిది అభివృద్ధి పాలన? ఎవరిది విధ్వంసపాలన? అనేది ఇప్పటికే ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు వైసిపి నాయకులకు దమ్ముందా? అని ప్రశ్నించారు. ఓటమి భయంతో, బదిలీలంటూ 77 మందిని జగన్ మడత పెట్టారన్నారు. మిగిలిన వారిని 50 రోజుల్లో జనం మడత పెడతారన్నారు. ప్రజలను మోసం చేసిన జగన్, సామాజిక ద్రోహం చేస్తున్నారని అన్నారు. జగన్ పేరు చెబితే బాబాయి గొడ్డలి వేటు, కోడి కత్తి, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్, ప్రోకో, ల్యాండ్,



సమావేశంలో మాట్లాడుతున్న మద్దిపాటి

శాండ్, వైన్, మైన్, మాఫియాలే గుర్తొస్తాయన్నారు. అధిక ధరలు, పన్నులు, చార్జీల పెంపు, అప్పులు, బాదుడు, హింస రాజకీయాలు, గుర్తుకొస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో ఉంగుటూరు నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 8/2024

Between:
Guthula Satyanarayana @ Sathibabu S/o. (Late) Apparao, Aged 58 Years, Occupation Nil, R/o. D.No. 69-6-68, Somalla Street, New Gaigolupadu, Kakinada Rural, KSCJ ...Petitioner
and
Vasamsetti Lakshmi, W/o. Sathibabu, Aged 53 Years, Housewife, R/o. D.No. 69-6-55/74, Gaigolupadu, Kakinada Rural, KSCJ ...Respondent

శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం యావన్మందికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పిటీషనర్, రెస్పాండెంట్ తాలూకు బాకీ ఇవ్వలేనని, కావున వానిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చెయ్యమని పిటీషన్ దాఖలు చేసియున్నారు. మీ హాజరు నిమిత్తం **ది.06-03-2024 తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. సదరు విషయమై ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరములు ఉన్నను తెలుపుకొనవచ్చును.

మురమళ్ళ సత్యనారాయణ, అడ్వకేట్
డో.నెం. 11-227, శ్రీ సాయి వెంకట దుర్గ నిలయం, వెంకట రమణ నగర్, ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 98660 06535

రెండు పేర్లు నాకు సంబంధించినవే

నిడదవోలు మండలం, డి.ముప్పవరం, డి.నెం.3-87-1రు కాపురస్తుడు ముప్పిడి కుటుంబరావు అను నాపేరు అన్నికార్డులలోను అనగా నా యొక్క ఆధార్ కార్డు నెం.8963 9804 8564లోను మరియు నా యొక్క గుర్తింపు కార్డు ఇతరేతర అన్ని కార్డులలోను నా పేరు ముప్పిడి కుటుంబరావు అని నమోదు కాబడియున్నది. కాని నా యొక్క పాస్‌పోర్టు నెం.జి6030948లో ముప్పిడి కోటుంబరావు అని నమోదు కాబడియున్నది. కావున ఈ రెండు పేర్లు అనగా **ముప్పిడి కుటుంబరావు (అలియాస్) ముప్పిడి కోటుంబరావు** పేర్లు నాకు సంబంధించినవే అని తెలియజేయు చున్నాను.

ఫోన్: 8712196455

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అమలాపురం వారి కోర్టులో
E.P. 46/2019, O.S. 235/2015

Between:
పడాల వెంకటరెడ్డి -పిటీషనర్లు
AND
కుందెం పార్వతి and Anothers -రెస్పాండెంట్లు

To:
2) కుందెం నాగ ఫణీంద్ర సుబ్బారావు, S/o. లేటు సత్యనారాయణ, చిన చంద్రాపురం, బండారులంక, అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. *-2వ రెస్పాండెంటు/ JDr*

దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్.ల స్వాధీనములో ఉన్న E.P. పిటిషను షెడ్యూలు ఆస్తి వేలం వేయించి వసూలు యిప్పించవలసినదిగా పిటిషనరు తమ కోర్టులో Execution Petition దాఖలు చేసినారు. 2వ రెస్పాండెంటుకు Order 21 R 66 CPC Notice నిమిత్తం 23-2-2024 సం॥ తేదీ వాయిదా అయివున్నది. ది. **23-2-2024 సం॥ తేదిని ఉదయం గం॥ 10.30 ని॥లకు** 2వ రెస్పాండెంటు పై కోర్టులో స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, Now డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, బండారులంక గ్రామపంచాయతీ, బండారులంక గ్రామం జిరాయితీ Dry మెరక R.S. No. 13/3, 0-02 1/2 Cents, out of full Ac. 3-63 cents and in R.S. No. 17/2, 0-01 1/2 cents మొత్తం 0-04 సెంట్లు, అందలి యిల్లు, ఇంటి నెంబరు 8-15 నకు హద్దులు.

తూర్పు: రోడ్డు. **దక్షిణం:** పడవల సుబ్రమణ్యం యిల్లు. **పడమర:** కందిబోటి ప్రజల భూమి. **ఉత్తరం:** లక్కింశెట్టి వెంకటేశ్వరరావు స్థలం షెడ్డు. యీ హద్దుల మధ్య స్థలం, అందలి నానా ఫలవృక్షములు, ఎలక్ట్రికల్ ఫిటింగు, ద్వార బంధములు, ద్వారమార్గములు సర్వం సహా.

కె.ఎస్.సర్వేశ్వరరావు
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాది
19-2-2024 అమలాపురం